నల్లా కనెక్షన్‌కు నేరుగా మోటర్లు పెట్టొద్దు

- మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్

మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్న నల్లా మోటర్లు

బొడ్రాయిబజార్, జూలై 29 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 30, 43వ వార్డుల్లో నల్లా కనెక్షన్‌కు నేరుగా మోటర్లు పెట్టి నీటిని వాడుకుంటున్న నివాసాలపై మున్సిపల్ అధికారులు సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పలువురు ఇండ్ల యజమానుల నుంచి నల్లా మోటర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని గృహాల యజమానులు నల్లా కనెక్షన్‌కు నేరుగా మోటర్లు పెట్టి నీటిని ట్యాంకులకు ఎక్కించడంతో పక్క గృహాల వారికి నీళ్లు రావడం లేదని ఫిర్యాదు వస్తున్నాయన్నారు. దీంతో ఆయా వార్డుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మోటర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా నల్లా కనెక్షన్‌కు మోటర్లు పెట్టి వాడినట్లు గుర్తిస్తే ఇంటి నల్లా కనెక్షన్‌ను తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వరుణ్, సిబ్బంది సయ్యద్ సమ్మి, వేణు, లైన్‌మెన్లు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌తో పేదలకు మోసం

- సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్, జూలై 29 : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌తో పేదలకు మోసం చేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ వారికి అనుకూలంగా బడ్జెట్ ప్రవేశ పెట్టిందన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతుకు, వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పించకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ధనరాజురెడ్డి, రాములు, గుండు వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, సూర్యనారాయణ, రమేశ్, కనకయ్య పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

గరిడేపల్లి, జూలై 29 : కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని పొనుగోడులో సోమవారం జరిగిన ఆ సంఘం జిల్లా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో చిన్న, మధ్య తరగతి పరిశ్రమల యాజమాన్యాలు, వేలాది మంది ఉద్యోగ, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తయారు చేసిన కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత, హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు యాగలక్ష్మి, శీలం శ్రీను, ఎస్.రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు యాకూబ్, అనంతప్రకాశ్, వట్టెపు సైదులు, ముత్యాలు, రామ్మూర్తి, సత్యం పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యానికి సినారె సేవలు చిరస్మరణీయం

- పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సత్యం, వాసుదేవ్

మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు గజవెల్లి సత్యం

రామగిరి, జూలై 29: తెలుగు సాహిత్యానికి సింగిరెడ్డి నారాయణరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నల్లగొండ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాదా వాసుదేవ్ కొనియాడారు. నల్లగొండలోని పెన్షనర్స్ జిల్లా భవనంలో సోమవారం నిర్వహించిన సినారె జయంతి ఉత్సవాల్లో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సినారె సాహిత్యం, ఆయన రాసిన సినిమా పాటలపై పెన్షనర్స్‌కు లిఖిత పూర్వక పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుకవిగా, సాహితీ వేత్తగా సినారె తెలుగు జాతికి అందించిన రచనలు మరువలేనివన్నారు. ఆయన రాసిన 'విశ్వంభర కావ్యానికి 1998లో జ్ఞానపీఠ్ పురస్కారం లభించిందన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు జెల్లా పుల్లయ్య, ఎస్.రవి ప్రసాద్, చొల్లెటి ప్రభాకర్, నీరజ, పద్మకుమారి, బి.మోహన్‌రావు పాల్గొన్నారు.

విశ్వకర్మ తేజస్విని ఆధ్వర్యంలో...

నల్లగొండలోని ఆదర్శకాలనీలో గల విశ్వకర్మ తేజస్విని కార్యాలయంలో సినారె చిత్రపటానికి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పెందోట సోము పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాఘవాచారి, రామకృష్ణచార్యులు పాల్గొన్నారు.

సంప్రదాయ అర్చకత్వాన్ని కొనసాగించాలి

- అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు వాసుదేవశర్మ

కార్యక్రమంలో పాల్గొన్న అర్చకులు

నార్కట్‌పల్లి, జూలై 29 : పూర్వం నుంచి కొనసాగుతున్న సంప్రదాయ అర్చకత్వాన్ని ముందు తరాలకు అందించేందుకు కృషి చేయాలని అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ అన్నారు. మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో సోమేశ్వర శివజ్ఞాన పీఠం వద్ద నిర్వహిస్తున్న జాతీయ శైవాగమ సదస్సు సోమవారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వాసుదేవశర్మ మాట్లాడుతూ శైవాగమ సంప్రదాయ వైభవాలను వివరించారు. చెర్వుగట్టు ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ అధ్యక్షతన జరిగిన సదస్సులో వివిధ ప్రాంతాలకు చెందిన అర్చకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
AL 3718 IL 260 WB
BS IV 2019 Model
TS04UC8989
Deal No : AVK01517D
Cell No. 9959445310
D No.797, 1st Floor, Bharath Reddy Complex, Opp: MRO Office, Main Road, Kodad-508206

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలిపత్రి : 9182777638

నిరంతర సాధనతోనే లక్ష్యానికి చేరువ

- కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ వైస్‌చాన్స్‌లర్ వెంకటరత్నం

విద్యార్థులతో మాట్లాడుతున్న వెంకటరత్నం

సూర్యాపేట అర్బన్, జూలై 29 : నిరంతర సాధనతో అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతామని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ వైస్ చాన్స్‌లర్ పి.వెంకటరత్నం అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో సోమవారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఎంతో మంది ఉద్యోగాలు సాధించారన్నారు. అదే బాటలో ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌లలో కష్టపడి, ఉద్యోగాలు సాధించి పుట్టిన ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. స్టడీ సర్కిల్‌తో పేద, మధ్య తరగతి కుటుంబాలకు లాభం చేకూరిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ చిట్టిపాక రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

హోంగార్డుల అక్రమ వసూళ్లపై సీఐ విచారణ

నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో విచారణ చేపడుతున్న హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు

నేరేడుచర్ల, జూలై 20 : పట్టణంలోని పలు వ్యాపారుల నుంచి హోంగార్డులు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారని వివిధ పత్రికల్లో వచ్చిన కథనానికి పోలీస్ ఉన్నతాధికారులు స్పందించారు. ఎస్సీ ఆదేశాల మేరకు సోమవారం నేరేడుచర్ల స్టేషన్‌లో హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు విచారణ చేపట్టారు. స్థానిక కూరగాయలు, పాలు, పండ్లు, పెరుగు ఇతర నిత్యావసరాల వ్యాపారస్తులను స్టేషన్‌కు పిలిపించి వారి నుంచి వివరాలు సేకరించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి వారి ఆదేశాల మేరకు హోంగార్డులపై చర్యలు తీసుకుంటామని సీఐ పేర్కొన్నారు.

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

- టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న టీఎస్ ఎమ్మార్పీయస్ నాయకులు

కోదాడ టౌన్, జూలై 29 : ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు అన్నారు. కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆగస్టు 6న జరిగే దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పంద రోజుల్లో వర్గీకరణ చేపడుతామని చెప్పి పది సంవత్సరాలు గడుస్తున్నా చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు వరంగల్ సభలో వర్గీకరణకు అనుకూలంగా మద్దతు తెలిపినందున కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్‌లో పోరాటం చేయాలని చెప్పారు. ఢిల్లీలో జరిగే దీక్షకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంపల్లి శ్రీను, సీనియర్ నాయకులు గంధం రంగయ్య, కంపాటి శ్రీను, చీమ శ్రీను, సిద్దెల రాంబాబు, పోలంపల్లి రామారావు, లాజర్, మంద రాజు, మాతంగి నరేశ్, కర్ల శాంతయ్య, కందుల రఘు, పగిడిమర్రి గోపి, బచ్చలకూరి రవి, శంభయ్య పాల్గొన్నారు.

అంధకారంలో అంబేద్కర్ చౌరస్తా

చౌరస్తా వద్ద వెలగని హైమాస్ట్ లైట్లు

కొండమల్లేపల్లి, జూలై 29 : కొండమల్లేపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న హైమాస్ట్ లైట్లు వెలుగక పోవడంతో నాలుగు రోడ్ల కూడలి వద్ద అంధకారం నెలకొంది. చౌరస్తా వద్ద ఉన్న హైమాస్ట్ లైట్ల మెయిన్ ఫీజ్ చెడిపోయి 15 రోజులు అవుతున్నా విద్యుత్‌శాఖ అధికారులు గానీ, గ్రామపంచాయతీ సిబ్బంది గానీ పట్టించుకోవడం లేదు. అంబేద్కర్ చౌరస్తా నాలుగు రోడ్ల కూడలి కావడంతో అర్ధరాత్రి వరకు వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. లైట్లు వెలుగక చీకటి నెలకొనడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు భయపడుతున్నారు. చీకట్లో రోడ్డు దాటేవారు కనిపించక పోవడంతో వాహనాలు వారిని ఢీకొని వెళ్లే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి లైట్లు వెలుగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మహేశ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

దివంగత ఆర్మీ జవాన్ మహేశ్‌కు ఎమ్మెల్సీ నివాళి

హాలియా, జూలై 29 : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆర్మీ జవాన్ ఈరేటి మహేశ్ చిత్రపటానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి నివాళులర్పించారు. సోమవారం సాయంత్రం ఆయన మండలంలోని మదారిగూడెం గ్రామానికి వెళ్లి మహేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఆవుల పురుశోత్తం, అల్లి పెద్దిరాజు, వర్రా వెంకట్‌రెడ్డి, బెడుదూరి వెంకట్‌రెడ్డి, మనాది పురుశోత్తం, అంజత్‌ఖాన్, షరీఫ్, రావులపాటి ఎల్లయ్య, మార్క్ ఉన్నారు.

పోలీస్ అమరుడు నాగరాజు సేవలు చిరస్మరణీయం

- ఎమ్మెల్యే వీరేశం

నాగరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, జూలై 29 : విధి నిర్వహణలో అమరుడైన కానిస్టేబుల్ నాగరాజు సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన చౌగోని నాగరాజు 41వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని అయిటిపాముల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. నాగరాజు తన ప్రాణాలను లెక్క చేయకుండా దేశ భద్రత కోసం ఉగ్రవాదులను తుద ముట్టించాడని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, నాయకులు పెద్ది సక్కయ్య, బెజవాడ సైదులు, మర్రి రాజు, చౌగోని శ్రీమన్నారాయణ, అంజన్‌కుమార్, వెంకట్‌రెడ్డి, లతీఫ్‌ఖాన్, మర్రి రాజు, గోపగాని పాండు పాల్గొన్నారు.

జీఓ నంబర్ 2ను రద్దు చేయాలి : డీటీయూ

నాగారం, జూలై 29 : జీఓ నంబర్ 2ను రద్దు చేయాలని, 317 జీఓపై వేసిన కేబినెట్ కమిటీ నిర్ణయాలను అనుసరిస్తూ టీచర్స్ ద్వారా స్వీకరించిన ప్రతి అప్పీల్‌ను పరిష్కరించాలని ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పాక లింగమల్లియాదవ్ అన్నారు. స్థానికంగా సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని కోరారు. అన్ని పాఠశాలల్లో స్కావెంజర్‌లను నియమించి సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యారంగానికి బడ్జెట్‌లో 7శాతం నిధులు కేటాయించారని, వాటిని సవరిస్తూ 20 నుంచి 25శాతం బడ్జెట్‌ను పెంచాలని కోరారు. సుదీర్ఘకాలంగా పరిష్కారం కాకుండా ఉన్న కామన్ సర్వీస్ రూల్స్‌ను వెంటనే పరిష్కరించేలా ప్రభుత్వం చొరవ చూపాలని తెలిపారు. కార్యక్రమంలో డీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేశ్, కోశాధికారి జనార్దన్, కార్యదర్శి సాంబయ్య, రాజు, శంకర్, కార్యవర్గ సభ్యులు బాబు సుధాకర్ నాగయ్య, శ్రీనివాసులు, సురేశ్, సాయినాథ్, సైదులు, విజయ్ పాల్గొన్నారు.

చలో అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలి

నూతనకల్ ; జూలై 29 : ఈ నెల 31 న పీవైఎల్ ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మున్న అశోక్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టు ప్రకారం ఉద్యోగ ఖాళీను భర్తీ చేయాలని తెలిపారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు రాజేశ్, వెంకట్, సురేశ్, నవీన్, వీరేందర్, రాజు పాల్గొన్నారు.

నేడు మహిళా సమైఖ్య విస్తృత జనరల్ కౌన్సిల్ సమావేశం

నేరేడుచర్ల, జూలై 29 : పట్టణంలో నేడు జరిగే సీపీఐ మహిళా సమైఖ్య విస్తృత జనరల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ ఎ.లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమైఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, జిల్లా అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి దేవర మల్లేశ్వరులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి. దనుంజయనాయుడు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సాగర్‌కు నీటిని విడుదల చేయడం పట్ల బీజేపీ హర్షం

నేరేడుచర్ల, జూలై 29 : శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ డ్యాంకు నీటిని విడుదల చేయడంపై సోమవారం నేరేడుచర్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలోని శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, మండలాధ్యక్షుడు పార్తనబోయిన విజయ్‌కుమార్, రాచకొండ రామకోటేశ్వర్‌రావు, శంకర్‌రెడ్డి, బక్కి రెడ్డి, నాగిరెడ్డి, సురేశ్, సైదులు ఉన్నారు.

కొత్త పింఛన్లలను వెంటనే మంజూరు చేయాలి : సీపీఎం

గరిడేపల్లి, జూలై 29 : దరఖాస్తు చేసుకుని ఏండ్లు గడుస్తున్నా కొత్త పింఛన్లు రావడం లేదని, వెంటనే మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి

నూతనకల్ ; జూలై 29 : వర్షాకాలంలో ప్రజలు రోగాలబారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో మురుగు గుంతలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమల ద్వారా వచ్చే మలేరియా, చికున్‌గున్యా, డెండీ, పైలేరియా వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నీటి నిల్వలు ఉన్న ప్రదేశాల్లో కిరోసిన్, వాడిన ఇంజిన్ ఆయిల్ చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు తారమ్మ, మాణిక్యమ్మ, దేవిరెడ్డివెంకటరెడ్డి, అనుముల రవీందర్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లో దివ్యాంగులకు తీవ్ర అన్యాయం

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్

బొడ్రాయిబజార్, జూలై 29 : దివ్యాంగులకు 5శాతం బడ్జెట్ కేటాయించాలని చట్టంలో ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేశాయని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని మిర్చియార్డులో సోమవారం ఏర్పాటు చేసిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక 3వ మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్ వాటాలో కేంద్రం వాటా కేవలం 300 రూపాయలేనని, 2011లెక్కల ప్రకారం దేశంలో 2.60 కోట్ల దివ్యాంగులు ఉంటే కేవలం 10లక్షల 30వేల మందికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. నూటికి 12మంది దివ్యాంగులు రాష్ట్రంలో ఉన్నారని, బడ్జెట్‌లో వారికి రూపాయి కూడా కేటాయించలేదన్నారు. సంస్కరణల పేరుతో దివ్యాంగుల లబ్ధిని తీసేస్తే ప్రభుత్వంపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య, జిల్లా కార్యదర్శి వీరబోయిన వెంకన్న, జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి లింగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శిరంశెట్టి రామారావు, మహిళా విభాగం నాయకురాలు వెలుగు వనిత, కె.వీరమల్లు, నర్సిరెడ్డి, భిక్షపతి, జెక్కా వెంకన్న పాల్గొన్నారు.

కాళేశ్వరంపై కాంగ్రెస్‌ది రాజకీయం

- బీఆర్ఎస్ నాయకుడు సతీశ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్

పాలకవీడు, జూలై 29 : కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తున్నదని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ అన్నాడు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లేందుకు ఇన్ని రోజులు కాళేశ్వరం మోటర్లు ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అల్టిమేటంతో దిగివచ్చి మోటర్లను ఆన్ చేసిందని తెలిపారు. అతిపెద్ద లిఫ్ట్ ప్రాజెక్ట్‌పై ఇప్పటికైనా రాజకీయాలు, తప్పుడు ప్రచారాలు మానుకొని రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మంద నాగయ్య, కరుణాకర్, వినోద్, సైదులు పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

తిరుమలగిరి జూలై 29 : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-89లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చౌటప్పల్‌లోని అమ్మానాన్న అనాథ ఆశ్రమంలో రూ.40వేలు విరాళం అందజేసి అక్కడి 600 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మనో సంద్రాన గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న వేణుసంకోజు, రచయితలు, కవులు

సామాజిక స్పృహ కలిగిన కవి రఘువీర్ ప్రతాప్

- సాహితీ వేత్త వేణు సంకోజు

రామగిరి, జూలై 29: సాహిత్యం, సామాజిక స్పృహతో ప్రజాచైతన్యానికి దోహదం చేసేలా రఘువీర్ ప్రతాప్ రచనలు ఉండడం గొప్ప విషయమని దాశరథి అవార్డు గ్రహీత, సాహితీవేత్త వేణు సంకోజు అన్నారు. నల్లగొండకు చెందిన రచయిత, కవి రఘువీర్ ప్రతాప్ రచించిన 'మనో సంద్రాన' గ్రంథాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల పక్షాన నిలబడి కవిత్వం రాసిన వారే నిజమైన కవులని పేర్కొన్నారు. కవులు వీవీ.రాఘవరెడ్డి, పెద్దూరి వెంకటదాసు మాట్లాడుతూ రఘువీర్ ప్రతాప్ కవితలను ప్రశంసించారు. అనంతరం గ్రంథ రచయిత రఘువీర్ ప్రతాప్,జ్యోస్నాదేవి దంపతులను ఘనంగా సన్మానించారు. ఎన్జీ కళాశాల తెలుగు విభాగం అధిపతి తండు కృష్ణకౌండిన్య అధ్యక్షతన జరిగిన సభలో సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి సాగర్ల సత్తయ్య, విశ్వకర్మ తేజస్వీని వ్యవస్థాపకుడు పెందోట సోము, కవులు, రచయితలు బెల్లి యాదయ్య, కొల్లోజు కనకాచారి, అలిగ్జాండర్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వల్లాల అచ్చయ్య, హసేనా, ఆనంద్, లింగమూర్తి, దాసోజు శ్రీనివాస్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, టీఎన్‌జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

డాక్టర్ మునీర్‌కు మదర్‌థెరిస్సా అవార్డు

అవార్డు అందుకుంటున్న డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్

మిర్యాలగూడటౌన్, జూలై 29 : మిర్యాలగూడ పట్టణానికి చెందిన జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్‌కు తమిళనాడులోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు మదర్‌థెరిస్సా అంతర్జాతీయ అవార్డు అందించారు. సోమవారం తమిళనాడులోని చెన్నై నగరంలోని స